# అదృష్టం

పాలకూర సీతాలత



"ఓసేవ్ పిచ్చిమొఖమా! మనం ఎలాగూ కష్టపడి లక్షలు సంపాదించలేం కనుక కనీసం ఈ రకంగానైనా ప్రయత్నించి లక్షాధికారులం అవుదాం." అన్నాడు భార్యతో వెంకటరత్నం.

"బానేవుంది సంబడం రేపు రాబోయే లక్షల సంగతి దేముడెరుగు గానీ ప్రస్తుతం ప్రతి నెలా కనీసం యాభై రూపాయలు ఖర్చుచేస్తున్నారు..." అంది ప్రమీల.

"అవును మరి! పెట్టుబడి లేకుండా వ్యాపారం చెయ్యడం సాధ్యం కాదు కదా! " అన్నాడు.

వెంకటరత్నంకి లాటరీల పిచ్చి. ఎప్పుడో ఒక రోజు అదృష్టం తనని వరిస్తుందనీ తను లక్షాధికారి కాగలనని పగటికలలు కంటూ వుంటాడు అతను. తన అదృష్టం పరీక్షించుకుందుకు కేవలం ఆంధ్రప్రదేశ్ లాటరీలనే నమ్ముకో లేదు. అన్ని స్టేటులవీ టిక్కట్లు కొంటూ వుంటాడు. లాటరీ ఫలితాలు వచ్చిన రోజున ఆత్రంగా పేపరు చూస్తాడు. కానీ ఇంతవరకు కనీసం ఒక వది రూపాయలు కూడ తగల్లేదు. అనవసరంగా డబ్బు ఖర్చుపెడుతున్నారంటూ ప్రమీల గొడవ పెడుతుంది. ఆమెకు నచ్చచెప్తూ వుంటాడు.

"పెళ్ళయిన పది సంవత్సరాలుగా చూస్తున్నాను. ప్రతీనెలా యాభై చొప్పున ఏడాదికి ఆరువందలు. పది సంవత్సరాలలో ఆరువేలు. " లెక్క చెపుతూ అంది ప్రమీల.

"సడన్‌గా రేపు పదిలక్షలు వస్తాయి. అందులో ఆరువేలు ఎన్నోవంతు! లెక్క కట్టు పది రూపాయలు వస్తే అందుకోసం ఆరు పైసలు ఖర్చు చేసినట్లు. తెల్సిందా?" అన్నాడు లెక్కలలో తనకు వున్న పాండిత్యం అంతా ఒలకబోస్తూ.

భర్తకున్న పిచ్చిని తలుచుకుని మాట్లాడలేదు ప్రమీల

" కోటి రూపాయల ఫస్టు ప్రైజు కూడా వుంది. అది వస్తే ఇంక

ఊహాలోకాల్లో విహరిస్తున్నాడు వెంకట రత్నం.

"చాల్లెండి. ఆధారంలేని నిచ్చెన వేసుకొని ఆకాశంలోకి వెళ్ళకండి. క్రింద పడితే దెబ్బలు తగులుతాయి " అంది ప్రమీల హెచ్చరికగా.

వెంకటరత్నంకి కోపం వచ్చింది.

"అలాగే వేళాకోళం చెయ్యి. రేపు నిజంగా ఆ రోజు రావాలేగాని నన్ను నెత్తిన పెట్టుకోవూ? ప్రజలు నాకు సన్మానలు చేస్తూవుంటే అది మీకు జరుగు తోందన్నంతగా మురిసిపోవా? "

"ఆ రోజు రానియ్యండి అప్పుడు చూద్దాం " అంది తేలిగ్గా ప్రమీల.

"అందుకేగదా నా ప్రయత్నం అంతా —మరి నా ఉత్సాహం మీద ఈ రకంగా నీళ్ళ జల్లడం మానెయ్యి " అన్నాడు వెంకటరత్నం.

ఏం జవాబు చెప్పాలో తెలియక మాట్లాడలేదు ప్రమిల

తను ఆ నెలలో ఎన్ని రకాల లాటరీ టిక్కట్లు కొన్నాడో లెక్క చూసుకుంటూ వుండిపోయాడు వెంకటరత్నం

* * *

"ఆ రోజు ఉదయం పేపర్లో వచ్చిన లాటరీ ఫలితాలు చూసిన వెంకటరత్నం చిన్నగా నిట్టూర్చాడు.

"మన గుమ్మందాకా వచ్చిన లక్ష్మి ఇంట్లోకి రాకుండా వెళ్ళిపోయింది " అన్నాడు.

"అంటే" అంది ప్రమీల.

"కేవలం ఒక్క నెంబరులో ఫస్టు ప్రైజు పోయింది.. " అన్నాడు దిగులుగా.

"ఒక్క నెంబర్లో పోయినా వెయ్యి నెంబర్లలో పోయినా ఫలితం ఒక్కటే కదా " అంది ప్రమీల.

"నా ఉత్సాహం మీద నీళ్ల చల్లడం మొదలయ్యిందా?" చిరాగ్గా అడిగేడు.

ప్రమీల మాట్లాడలేదు

"లక్ష్మికోసం నా యింటి తలుపులు ఎప్పుడూ తెరచి వుంటాయి.." అన్నాడు.

"అలాగే కనీసం రాత్రిపూట అయినా ఆ తలుపులు మొయ్యండి లేక పోతే ఏ దొంగో వచ్చి కొంపలో ఉన్న దంతా దోచుకుపోగలడు. వస్తుందని ఎదురుచూస్తూ కూర్చుంటే ఉన్నది పోగలదు" అంది ప్రమీల వేళాకోళంగా.

"ప్రమీలా " గట్టిగా అరిచాడు కోపంతో వెంకటరత్నం.

ప్రమీల లోపలికి వెళ్ళిపోయింది.

భోజనంచేసి ఆఫీసుకు బయలు దేరుతూ అన్నాడు భార్యతో.

"ఈసారి డ్రా మన ఊళ్లోనేట ఈసారి మరిన్ని టిక్కట్లు కొంటాను. "

భార్య జవాబు చెప్పకపోవడంతో ఆమెకు తన ఖర్చుమీద కోపం వచ్చిందని గ్రహించాడు తనూ మాట్లాడలేదు మెట్లు దిగుతుంటే భార్య అంది

"జానకికి సాయంత్రం బట్టలు కొనాలి "

జవాబు చెప్పకుండా వెళ్ళిపోయాడు. జానకివాళ్ళ కూతురు పదేళ్ళ వయసు వచ్చే నెలలో ఆమె పుట్టినరోజు వుంది. ఆమెకు పట్టు పరికిణీ కుట్టిస్తానని' అ సాయంత్రం దుకాణానికి వెళ్దామని తనంత తానే అన్నాడు ఆ ఉదయం వెంకటరత్నం కూతురుతో. ఆ విషయం మర్చిపోయినట్లు మాట్లాడకుండా వెళ్ళిపోయాడు.

ఆ సాయంత్రం వచ్చాక ప్రమీల ఆ సంగతి ఎత్తితే విరుచుకుపడ్డాడు

ఆ తర్వాత జానకి అడిగింది. అప్పుడు మెత్తబడిపోయాడు.

బజారుకు వెళ్ళి కూతురుకు నచ్చిన బట్టలు తీశాడు ఆ తర్వాత ఒక పాతిక రూపాయలు ఖర్చుచేసి లాటరీ టిక్కట్లు కొన్నాడు

కోపంగా వున్న భర్తను ప్రసన్నం చేసుకునే ఉద్దేశంతో ప్రమీల అంది.

"ఎప్పటికంటే ఎక్కువ టిక్కట్లు కొంటానని అన్నారుగా తక్కువ కొన్నారేం?"

"అప్పుడే ఏమయ్యింది? వేరు వేరు తేదీల్లో వేరు వేరు దుకాణాలనుంచి కొంటాను. అదృష్టం ఎక్కడవుందో తెలియదు కదా " అన్నాడు వెంకటరత్నం

"మంచి తెలివే మీది" అంది ప్రమీల.

మామూలు మూడ్‌లోకి వచ్చేశాడు వెంకటరత్నం

"చూద్దాం ఈసారి ఎందుకో అదృష్టం తప్పకుండా మనకి కలసి వస్తుందన్న నమ్మకం కలుగుతోంది" అన్నాడు.

'ఒకసారి ఆ లాటరీ ఏదో తగిల్తే, ఇక ఈ పిచ్చి పూర్తిగా పోవచ్చు. కనీసం అందుకోసమైనా ఆ లాటరీ తగిల్తే బాగుండును ' అనుకుంది ప్రమీల.

ఆ రాత్రి వెంకటరత్నానికి కల వచ్చింది

అతనికి లక్షలు వచ్చాయి. అతన్ని అందరూ అభినందిస్తున్నారు. ఎక్కడలేని గౌరవం యిస్తున్నారు ఉద్యోగం రిజైన్‌చేసి లంకంత కొంప కట్టుకుని పెద్ద కారులో తిరుగుతూ భార్యకూ, కూతురికీ మెడనిండా నగలు చేయించి మురిసిపోతున్నాడు అప్పుడే మెలకువ వచ్చింది. అది కల అని తెలియగానే నీరుకారిపోయాడ.

టైము చూస్తే అయిదయ్యింది

తెల్లవారు జామున వచ్చిన కల ఇది. తప్పక నిజం అవుతుంది.

ఆ ఆలోచన రాగానే సంబరపడిపోయాడు.

తను ఈ వెధవ ఉద్యోగం ఇక ఎక్కువ రోజులు చెయ్యక్కర్లేదు.

* * *

తన ఇంట్లో కనకవర్షం కురిపించబోయే 'సౌభాగ్యలక్ష్మి లాటరీ' డ్రా ఆ రోజే ఫస్టుప్రైజు పది లక్షలు. ఆ రోజు



ఉదయం లేవగానే వెంకటరత్నం లక్ష్మిదేవి పటానికి నమస్కరించాడు. స్నానం చేసి 'లక్ష్మిపూజ' చేశాడు. ఆ రోజు ఆఫీసుకి శలవుపెట్టి, తను కొన్న వంద రూపాయల టిక్కెట్లు జేబులో కుక్కుకుని 'డ్రా' జరుగుతున్న చోటుకి వెళ్ళాడు.

ఆ ఆఫీసు ముందు వెంకటరత్నం లాంటి చాలామంది గుమిగూడి వున్నారు. అందరికీ ఏదో ఆశ. రెండు గంటల సేపు వేచివున్న తర్వాత ఫలితాలు తెలిశాయి. బోర్డుమీద నెంబర్లు రాసి వేళ్లాడదీశారు. ఫస్టు ప్రైజు వచ్చిన నంబరుతో తన టిక్కెట్ల నంబర్లు సరిపోయాయేమో ఆత్రంగా చూడ్డం మొదలుపెట్టాడు. ఇంతలో మరో కబురు.

"ఫస్టుప్రైజు వచ్చిన టిక్కెట్టు ఆ ఊళ్ళోంచే అమ్మబడిందట."

ఆ వార్త విన్నాక మరింత చలనం కల్గింది వెంకటరత్నంలో. తను కొన్న టిక్కెట్లన్నీ ఆ ఊళ్ళోంచే. గుండె వేగంగా కొట్టుకోవటం జరిగింది శరీరం రోమాంచితం అయ్యింది ఆత్రంగా టిక్కెట్లన్నీ చూశాడు. కానీ కానీ...

ఫస్టు ప్రైజు తనది కాదు. మరోసారి చూశాడు. లక్ష్మి తనను వరించలేదని

వెళ్ళిపోయాడు.

జానకివాళ్ళ కూతురు పదేళ్ళ వయసు వచ్చే నెలలో ఆమె పుట్టినరోజు వుంది ఆమెకు పట్టు పరికిణీ కుట్టిస్తానని' ఆ సాయంత్రం దుకాణానికి వెళ్దామని తనంత తానే అన్నాడు ఆ ఉదయం వెంకటరత్నం కూతురుతో. ఆ విషయం మర్చిపోయినట్లు మాట్లాడకుండా వెళ్ళిపోయాడు

ఆ సాయంత్రం వచ్చాక ప్రమీల ఆ సంగతి ఎత్తితే విరుచుకుపడ్డాడు

ఆ తర్వాత జానకి అడిగింది. అప్పుడు మెత్తబడిపోయాడు.

బజారుకు వెళ్ళి కూతురుకు నచ్చిన బట్టలు తీశాడు ఆ తర్వాత ఒక పాతిక రూపాయలు ఖర్చుచేసి లాటరీ టిక్కెట్లు కొన్నాడు

కోపంగా వున్న భర్తను ప్రసన్నం చేసుకునే ఉద్దేశంతో ప్రమీల అంది

"ఎప్పటికంటే ఎక్కువ టిక్కెట్లు కొంటానని అన్నారుగా తక్కువ కొన్నారేం?"

"అప్పుడే ఏమయ్యింది! వేరు వేరు తేదీల్లో వేరు వేరు దుకాణాలనుంచి కొంటాను అదృష్టం ఎక్కడవుందో తెలియదు కదా " అన్నాడు వెంకటరత్నం

"మంచి తెలివే మీది" అంది ప్రమీల.

మామూలు మూడ్‌లోకి వచ్చేశాడు వెంకటరత్నం

"చూద్దాం ఈసారి ఎందుకో అదృష్టం తప్పకుండా మనకి కలిసి వస్తుందన్న నమ్మకం కలుగుతోంది" అన్నాడు.

'ఒకసారి ఆ లాటరీ ఏదో తగిలితే,ఇక ఈ పిచ్చి పూర్తిగా పోవచ్చు. కనీసం అందుకోసమైనా ఆ లాటరీ తగిలితే బాగుండును ' అనుకుంది ప్రమీల.

ఆ రాత్రి వెంకటరత్నానికి కల వచ్చింది

అతనికి లక్షలు వచ్చాయి. అతన్ని అందరూ అభినందిస్తున్నారు ఎక్కడలేని గౌరవం యిస్తున్నారు ఉద్యోగం రిజైన్‌చేసి లంకంత కొంప కట్టుకుని పెద్ద కారులో తిరుగుతూ భార్యకూ, కూతురికీ మెడనిండా నగలు చేయించి మురిసి పోతున్నాడు అప్పుడే మెలకువ వచ్చింది అది కల అని తెలియగానే నీరుకారి పోయాడు.

టైము చూస్తే అయిదయ్యింది

తెల్లవారు జామున వచ్చిన కల ఇది తప్పక నిజం అవుతుంది

ఆ ఆలోచన రాగానే సంబరపడి పోయాడు.

తను ఈ వెధవ ఉద్యోగం ఇక ఎక్కువ రోజులు చెయ్యక్కర్లేదు

* * *

తన ఇంట్లో కనకవర్షం కురిపించ బోయే 'సౌభాగ్యలక్ష్మి లాటరీ' డ్రా ఆ రోజే ఫస్టు ప్రైజు పది లక్షలు. ఆ రోజు



ఉదయం లేవగానే వెంకటరత్నం లక్ష్మీదేవి పటానికి నమస్కరించాడు. స్నానం చేసి 'లక్ష్మీపూజ' చేశాడు. ఆ రోజు ఆఫీసుకి శలవు పెట్టి, తను కొన్న వంద రూపాయల టిక్కట్లు జేబులో కుక్కుకుని 'డ్రా' జరుగుతున్న చోటుకి వెళ్ళాడు.

ఆ ఆఫీసు ముందు వెంకటరత్నం లాంటి చాలామంది గుమిగూడి వున్నారు. అందరికీ ఏదో అశ రెండు గంటల సేపు వేచివున్న తర్వాత ఫలితాలు తెలిశాయి బోర్డుమీద నెంబర్లు రాసి వేళ్లాడదీశారు. ఫస్టు ప్రైజు వచ్చిన నంబరుతో తన టిక్కట్ల నంబర్లు సరిపోయాయేమో ఆత్రంగా చూడ్డం మొదలుపెట్టాడు. ఇంతలో మరో కబురు.

"ఫస్టుప్రైజు వచ్చిన టిక్కట్టు ఆ ఊళ్ళోంచే అమ్మబడిందట."

ఆ వార్త విన్నాక మరింత చలనం కల్గింది వెంకటరత్నంలో. తను కొన్న టిక్కట్లన్నీ ఆ ఊళ్ళోంచే. గుండె వేగంగా కొట్టుకోవటం జరిగింది శరీరం రోమాంచితం అయ్యింది ఆత్రంగా టిక్కట్లన్నీ చూశాడు. కానీ కానీ...

ఫస్టు ప్రైజు తనది కాదు. మరోసారి చూశాడు. లక్ష్మి తనను వరించలేదని

తెలిసిపోయింది. పోపీ సెకండ్ ప్రైజు.. చూశాడు. అదీ తనకు రాలేదు. పోపీ థర్డ్ ప్రైజు చూశాడు ఊహు తనకురాలేదు. పోపీ అయిదు రూపాయల ఆఖరి ప్రైజు చూశాడు.. నో నో తనకు రాలేదు

వంద లంఖణాలు చేసినవాడిలాగ డీలాపడిపోయాడు. ఎక్కడలేని నీరసం తనని అవహించింది. ముఖం వాడి పోయింది. ఏ ఆధారంతో అలా అను కున్నాడో తెలియదుగానీ ఈసారి తప్ప కుండా తనకు ప్రైజు వస్తుందని అను కున్నాడు. ఆ ఆశ నిరాశయ్యేసరికి ఎందుకో అతనికి ఉక్రోషం వచ్చింది. ఏడుపు రాలేదు గానీ కళ్లు చెమ్మగిల్లాయి.

నీరసంగా కాళ్లు ఈడ్చుకుంటూ ఇల్లు చేరాడు. సాయంత్రందాకా ఆఫీసునుంచి రాని భర్త ఆరోజు అంత త్వరగా రావ డంతో ఆశ్చర్యపోయింది ప్రమీల గాభ రాగా అతని దగ్గరకొచ్చి-

"ఒంట్లో బాగోలేదా?" అంది.

ఆమె అనుకోవడంలో తప్పులేదు. ఎందుకంటే అతని వాలకం అలాగే వుంది కళ్లు ఎర్రబడ్డాయి. జుట్టు రేగివుంది. మాట నీరసంగా వుంది అతనికి ఎందుకో ఈ ప్రపంచంమీదే కసిపుట్టింది నెమ్మ దిగా విషయం చెప్పాడు.

"రాంపోవడం అనేది ఎన్నోసార్లు జరిగింది. ఇదే మొదటిసారి ఐనట్టుగా ఎందుకింత నీరసించిపోతారు ఏదీకూడా అంత గట్టిగా మనసుకు పట్టించుకో కూడదు. ఏం జరిగినా మన మంచికే అన్నట్టుగా తేలిగ్గా తీసుకోవాలి" అంది. ప్రమిల

"ఎందుకో ఈసారి నాకు గట్టి నమ్మ కం వుండింది." అన్నాడు వెంకటరత్నం అతి కష్టంమీద గొంతు పెగుల్చుకుని.

"ప్రతిసారీ వుండేది, ఈసారికేం ఖర్మ?" అంది ప్రమీల మామూలుగా.


అంతే దాంతో తోకతొక్కిన తాచు లాగా లేచాడు. అతని అహాన్ని ఎవరో చూసి గట్టిగా దెబ్బకొట్టినట్లు అయింది. అసలే విచారంతో మూలుగుతున్నాడు. ఇలాంటి పుల్ల విరుపు మాటలంటే మరింత బాధగా వుంది. మానుతున్న గాయాల్ని పుల్లతో కెలికినట్లయింది. నిశ్చలంగా వున్న తటాకంలో ఎవరో రాయి విసిరి నట్లు అయింది అందుకే పళ్లు కొరు కున్నాడు చిరాగ్గా జుత్తులోకి వేళ్లుపోనిచ్చి కళ్లు మూసుకున్నాడు. అతని కోపం అంతా భార్యమీదకు మళ్లింది.

"వెటకారం చాలించు నన్ను విసి గించకు నాకు కోపంవస్తే ఏంచేస్తానో తెలీదు," అన్నాడు.

ప్రమీల మాట్లాడకుండా వుండి పోయింది

ఒక నిముషం తర్వాత-

సడన్‌గా ఏదో గుర్తువచ్చినదానిలా అంది




"జానకి కూడా ఒక లాటరీ టిక్కెట్టు కొంది. దానికి ప్రైజు వచ్చిందేమో చూడండి!"

"జానకి టికెట్టుకొందా?" ఆశ్చర్యంగా అడిగేడు వెంకటరత్నం.

"అవును స్కూల్లో తన క్లాసు పిల్లలందరూ ఒక్కొక్క టిక్కెట్టు కొన్నారట. తనూ కొంటానని పేచీ పెట్టింది. వద్దంటే వినలేదు అప్పుడు నా దగ్గర ఒక్క రూపాయి వుంటే ఇచ్చాను. ఒక టిక్కెట్టు కొనితెచ్చింది." అంది ప్రమీల.

"నేను వంద టిక్కెట్లుకొంటే ప్రైజు రాలేదు? నీ అదికొన్న ఒక్క టిక్కెట్టుకి వస్తుందా? నీ కూతురు అంత అదృష్టవంతురాలా?" వేళాకోళంగా అన్నాడు వెంకటరత్నం.

"ఏమో ఏం చెప్పగలం? అయినా చూస్తే ఏంపోతుంది?" అంది శాంతంగా ప్రమీల.

"ఏం పోతుందా? నా పరువు నీ దృష్టిలో అది ఇంకా దిగజారిపోతుంది. ఇప్పటికే వీటిమీద ఖర్చు చేస్తున్నానని ఏడుస్తున్నావు దానికి నిజంగా ప్రైజు వస్తే ఇక నన్ను లెక్కచేస్తావా నువ్వు?" అసూయగా అన్నాడు

ప్రమీల లాటరీ టిక్కెట్టు తీసుకొచ్చి వెంకటరత్నం చేతిలో పెట్టింది.

వెంకటరత్నం దానివైపు చూడకుండా వుండలా నలిపాడు. జేబులోంచి అగ్గిపెట్టెతీసి పుల్లగీసి ఆ టిక్కెట్టు అంటించాడు. అది ఒక నిమిషంలో బూడిద అయ్యింది.

'దీనికి ఎంత పొగరో భర్త వంద టిక్కెట్లుకొన్నా రాలేదంటే బాధపడకుండా, తన కూతురు కొన్న ఒక్క టిక్కెట్టుకి లక్షలు వచ్చాయా అని ఆరా

తిన్నోంది.' అని అనుకున్నాడు వెంకట రత్నం.

వంటింట్లోంచి అప్పుడే వచ్చిన ప్రమీల నేలమీది బూడిదను ఆశ్చ ర్యంగా చూసింది.

"నీ కూతురు కొన్న లాటరీటిక్కెట్టు అది. " అన్నాడు.

"ఎందు కలా బూడిద చేశారు?" అంది

"ఆ టిక్కెట్టుమీద అయిదు రూపా యల బహుమతి వచ్చినా నేను భరించలేను కనుక. దాని టిక్కెట్టుకి ప్రైజు వచ్చిన రోజున నువ్వు నన్ను కుక్క కంటే హీనంగా చూస్తావు కనుక," అన్నాడు వెంకటరత్నం.

మాటరాక భర్తమాటలకు ఆశ్చర్యంగా నిలబడిపోయింది ప్రమీల ఎంత అసూయ అతనికి

"మిమ్మల్ని అర్థంచేసుకోవడం చాలా కష్టం." అంది.

"అవును. అందుకే కాబోలు పెళ్లి అయి ఇన్ని సంవత్సరాలు గడిచినా నన్ను అర్థంచేసుకునే ప్రయత్నం చెయ్యనేలేదు నువ్వు నువ్వు నన్ను అర్థంచేసు కుంటే నా బ్రతుకు మరోలా వుండేది." అతను ఏం మాట్లాడుతున్నాడో అతనికే తెలియటంలేదు. అతనిలోని నిరాశ, అసూయ-అతన్ని పిచ్చివాడిగా చేశాయి.

అతనికి ప్రపంచం అంటేనే రోత కల్గింది. అందరూ తనని పరిహసిస్తూ తనని వెర్రివెధవలా చూస్తున్నారని అన్పించింది. తలంతా దిమ్ముగా వుంది. అందుకే ఇంకేం మాట్లాడకుండా లేచి వెళ్లి పడుకున్నాడు. ప్రమీలకూడా పలక రించలేదు

అతన్ని పలకరించకపోవడమే మంచి దనీ, కదిపితే కరిచేలా వున్నాడనీ అను కుని ఊరుకుంది.

తన దౌర్భాగ్యానికి చింతించింది. భర్తకు ఏ ఇతర చెడు అలవాట్లులేవు ఈ ఒక్క లాటరీల పిచ్చి తప్ప అది తన బ్రతుకులో ఏ అగాధాన్ని తెచ్చిపెడు తుందో అని ప్రతి క్షణమూ భయపడు తూనే వుంది ఈ రోజు భర్త ఇంత మానసికంగా దిగజారిపోతాడని ఆమె ఊహించలేదు.

"భగవాన్! అయన్ని చూస్తే నాకు భయంగా వుంది అయన్ను మామూలు మనిషిని చెయ్యి ప్రభూ! " అని మన సులో మొక్కుకుంది.

సాయంత్రం నాలుగు అయ్యింది. స్కూలునుంచి జానకి వచ్చింది.

చూస్తూనే ఆనందంతో అంది జానకి-

"అమ్మా నేను కొన్న లాటరీ టిక్కెట్టు ఏదమ్మా? దానికి మొదటి బహుమతి పదిలక్షలు వచ్చిందట "

ఆశ్చర్యపోయింది ప్రమీల.

"నిజంగానా?" అంది.

"అవును నాన్నగారు ఆఫీసునుంచి రాగానే ఆ టిక్కెట్టు ఇద్దాం వెళ్లి

డబ్బు తెస్తారు " అంది జానకి.

ప్రమీలకు నమ్మకం కలగటంలేదు.

"ఆ టికెట్టు నంబరు నీకు ఎలా తెలుసు? టికెట్టు ఇంట్లోనే వుందిగా ... " అంది.

"నాకు బాగా గుర్తుంది నా టికెట్టు నెంబరు 1234321 ఒకటినుంచి నాలుగు దాకా వరసగా పెరుగుతూ వెళ్లి ఆ తర్వాత ఒకటిదాకా తగ్గుతూ వస్తుంది అందుకే ఆ నంబరు గుర్తుంది సిరీస్ ఎల్లాగూ గుర్తుంది అద్భుతంగా నా టికెట్టుకే వచ్చింది బహుమతి మొత్తం పది లక్షలు "

శిలలాగా నిలబడిపోయింది ప్రమీల.

"చెప్పమ్మా టికెట్టు ఎక్కడ పెట్టావ్?"

"టికెట్టు పోయింది, అయితే ఈ విషయం నాన్నగారికి చెప్పకు ఈ టికెట్టుకే పది లక్షలు బహుమతి వచ్చిందని తెలిస్తే ఆయన 'షాక్' తింటాడు డబ్బు పోతే పోనియ్యి ఆయనకు ఏమైనా అయితే మొదటికే మోసం. ఆ విషయం మర్చిపో " అంది ప్రమీల

విషయం అర్థంకాని జానకి తల్లి వైపు చూస్తూవుండిపోయింది. అయోమయంగా ఇంతలో 'ధబ్' అని చప్పుడైంది

వెంకటరత్నం ఎప్పుడులేచాడో తెలియదు గానీ గుమ్మం దగ్గర నిలబడి భార్యకి, కూతురికి జరిగిన సంభాషణ అంతా విన్నాడు తను చేతులారా తగలబెట్టిన టికెట్టుకే ఫస్టుప్రైజు వచ్చిందనీ, తనే అదృష్టాన్ని దూరంగా తరిమికొట్టాడనీ అనుకోగానే కాళ్లక్రింద భూమి కంపించింది తల తిరిగింది గుండెల్లో నొప్పి పుట్టింది గుండె దగ్గర చెయ్యి వుంచకు నేలమీదకు పడిపోయాడు

ఆ 'ధబ్' అన్న శబ్దం అలా అతను పడిపోయినప్పుడు వచ్చిందే.

అతని తల బలంగా గోడకు తగులుకుంది.

ప్రమీల, జానకి - ఆత్రంగా అతని వైపు పరుగుతీశారు

* * *

ఓ అదృష్టమా! మనిషి నిన్ను వెతుక్కుంటూ నీ వెనకాల పరుగు తీసినంతకాలమూ అతనికి అందకుండా పోతావు. అలిసిపోయి కూర్చుంటే నీ అంతట నువ్వు వచ్చి ఆ వ్యక్తి ఇంటి తలుపు తట్టుతావు ఆ శబ్దం వినిపించక లేదా విన్నా లేచివచ్చి తలుపు తియ్యడానికి ఓపికలేక అలాగే వుండిపోతాడు. తలుపు తియ్యలేదని నువ్వు వెళ్లిపోతావు వాట్ ఎ పిటీ!!